సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way




సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి **2**

సంపుటి : 02 | సంచిక : 165 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 09 నవంబర్ 2025 | పేజీలు : 04

## జనగామ జీజీహెచ్‌లో..

# వాళ్లు డాక్టర్లేనా..?




- కుక్క కాటు వ్యాక్సిన్ కోసం వస్తే.. ఎంత మంచి సేవలో..!
- మందున్నా.. సూది వేయరాదట!
- జనగామ జిల్లా వైద్యుల తీరిది..!





(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా)

జనగామ జిల్లా కేంద్రంలో ఉన్న జీజీహెచ్ పేరుకు పెద్దాస్పత్రే కానీ.. సేవలు మాత్రం అంతంతే అన్నది మరోసారి స్పష్టమైంది. 'ప్రభుత్వ డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..' అంటూ ఓ పక్క జిల్లా జిల్లా కలెక్టర్, వైద్యశాఖ ఉన్నతాధికారులు చెబుతుంటే.. జీపీహెచ్‌లో మాత్రం అందుకు విరుద్ధంగా సేవలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే కేసులను ఎలా తప్పించుకుందామా అన్నట్టుగా డాక్టర్లు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. జిల్లా కేంద్రంలోని పెద్ద దవాఖానాలో కనీసం ఇమ్యునో గ్లోబిన్ ఇంజక్షన్ ఇవ్వరాని డాక్టర్లు ఉన్నారంటే.. వారి సేవలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు..

### రెఫర్.. రెఫర్.. రెఫర్..

పాలకుర్తికి చెందిన నాలి గౌతమ్ ఆరేళ్ల అనే చిన్నారిని కుక్క కరవడంతో శనివారం తల్లిదండ్రులు జనగామ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అయితే జిల్లా ఆస్పత్రి డాక్టర్లు చిన్న బాబు కావడంతో చంపక్ హిల్స్ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. అయితే అక్కడి వెళ్లాక చంపక్ హిల్స్ డాక్టర్లు సదురు బాబు తండ్రి శ్రీనివాస్‌ను ఇక్కడ వ్యాక్సిన్ లేదు జిల్లా ఆస్పత్రి వెళ్లాలని తిరిగి పంపించారు. తీరా జిల్లా ఆస్పత్రికి వచ్చాక ఇక్కడ వ్యాక్సిన్ ఉంది కానీ.. అది ఇవ్వడం రాదంటూ జీజీహెచ్ డాక్టర్లు అక్కడి నుంచి ఎంజీఎంకు రెఫర్ చేశారు. దీంతో బాధితులు ఉసూరుమంటూ అక్కడి నుంచి బయలుదేరి అర్ధరాత్రి ఒకటి తర్వాత ఎంజీఎంకు చేరుకుని బాబుకు వ్యాక్సిన్ వేయించారు. దీనిని బట్టి చూస్తే జనగామ జిల్లాలో ఆస్పత్రులు, డాక్టర్ల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక కుక్క కాటకు వ్యాక్సిన్ వేసేందుకు ఇక్కడి నుంచి అక్కడి.. అక్కడి నుంచి ఇక్కడి.. తర్వాత ఎంజీఎంకు రెఫర్ చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నారు.








# సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

**వరంగల్ కలెక్టర్ సత్య శారద**

**వరంగల్, మన చౌరాస్తా :** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ , డి ఆర్ డి ఓ, క్రీడల, సంక్షేమ శాఖలు, శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ , శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవ సేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, టాయిలెట్ డిసెంబర్ 15 నాటికి అందుబాటులోకి తీసుకోరావాలని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నష ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివ రావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత,జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్య లక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా:** కొమురవెల్లి మండల కేంద్రంలో, కొమురవెల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రథసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోపురం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మేరుగు కృష్ణ, లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, కాయిత శ్రీనాథ్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, బత్తిని నర్సింహులు, సానాది భాస్కర్, ఏర్పుల కృష్ణ, జంగని రవి, శెట్టిపల్లి విజేందర్, పంజాల మల్లేశం, స్వాములపల్లి రమేష్, బుడిగి అశోక్, ఏర్పుల రాజు, వంగ ప్రసాద్ రెడ్డి, ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, కొయ్యడ ప్రశాంత్, సాయికృష్ణ , మల్లం బాలయ్య, జనగామ శ్రీకాంత్, దొడ్ల విష్ణుమూర్తి, పబ్బోజు రాములు చారి, ఎక్కలదేవి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, చింతల పర్శారాములు, దండు రమేష్, ఈగ కనకయ్య, బుడిగే ఐలేని, పొన్నం శేఖర్, చింతల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన మన ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, భగవంతుడు వారికి గట్టి బలం, సంకల్పం అందించి రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు.





# బచ్చన్నపేటలో సీఎం బర్త్ డే వేడుకలు

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి పరుస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో విధాలుగా సొంత అన్నలాగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ దండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అలాంటి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ మంచిగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, జిల్లా సందీప్, గిద్దల రమేష్, రామీని మదన్మోహన్, చెరుకూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, అంబాలా ఆగయ్య గౌడ్, వేముల బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, సిరిపాటి రామదాసు, ఇరుగు ప్రకాష్, భాస్కర్ రెడ్డి, దిడిగా రమేష్, మల్లేష్,దాసరం శ్రీనివాసరెడ్డి,నడిగొట్టు శ్రీకాంత్,నడిగొట్టు బిక్షపతి,మల్లేశం, నీల రమేష్, కొండ హరికృష్ణ ,కోక్కలకొండ బాబు, ఎద్దు నాగయ్య , శీను పాల్గొన్నారు.



## చెప్పులు కుట్టే చివరి వారసుడు

# దేవయ్య కన్నుమూత

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన పులి దేవయ్య (65) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత 45 సంవత్సరాలుగా ముల్కనూర్ గ్రామ అంబేద్కర్ చౌరస్తా వద్ద చెప్పులు కుట్టే వృత్తిని కొనసాగిస్తూ జీవనోపాధి పొందుతూ వచ్చారు. తన తండ్రి నుంచి వారసత్వంగా అందుకున్న ఈ కులవృత్తిని ఇంతకాలం కొనసాగిస్తూ పేదరికంలోనూ ముగ్గురు ఆడపిల్లలకు ఉన్నత విద్య కల్పించి వివాహాలు జరిపించడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. మండల ప్రజలందరితో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉన్న దేవయ్య మరణం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. నేటి ఆధునిక సమాజంలో చెప్పులు కుట్టే వృత్తి నెమ్మదిగా అంతరించిపోతున్న తరుణంలో ఆ వృత్తిని చివరి వరకు నిలబెట్టిన



దేవయ్య మరణం సామాజిక వర్గాలను విస్మయానికి గురి చేసింది. ఆయనకు ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.



# నిజమే..!

## విజయ్‌ను పెళ్లి చేసుకోబోతున్నా

ఎట్టకేలకు రష్మిక తన పెళ్లిపై క్లారిటీ ఇచ్చారు. నటుడు దేవరకొండ విజయ్‌ను వివాహం చేసుకోబోతున్నట్లు చెప్పారు. అలాగే ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు అనుకున్నదే నిజమని ఒప్పకున్నారు. తన కోసం యుద్ధం చేసే జీవిత భాగస్వామి కావాలని నటి రష్మిక తాజాగా ఓ చిట్‌చాట్‌లో తెలిపారు. వరుస సినిమాలు, విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం వార్తలతో గతకొన్ని రోజులుగా నిత్యం రష్మిక ట్రెండిరగ్‌లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ చిట్‌చాట్‌లో ఆమె పాల్గొన్న సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం చెప్పారు. తన భాగస్వామి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక అభిమాని కోరగా రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్నట్లు వివరించారు. నిజాయితీగా చెప్పాలంటే నన్ను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలి. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే వ్యక్తి.. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని నేను కోరుకుంటున్నాను. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, నాకోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలి. అలాంటి భాగస్వామి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తా అని రష్మిక తెలిపారు. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు? అని మరో అభిమాని అడగ్గా.. డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తా. ఎందుకంటే నాకు నరుటో పాత్ర చాలా ఇష్టం. పెళ్లి చేసుకుంటే విజయ్‌ని చేసుకుంటా అని చెప్పారు. ఈ సమాధానంతో ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. రష్మిక థాంక్స్ చెప్పారు. అక్టోబర్ 3న రష్మిక, విజయ్‌ల నిశ్చితార్థం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఈ మధ్య పలు ఇంటర్వ్యూల్లో రష్మిక పరోక్షంగా స్పందించారు. 'నా ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు ఏం అనుకుంటున్నారో అదే నిజం. సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా' అని అన్నారు. ఇప్పుడు విజయ్‌తో పెళ్లి విషయంలో స్పష్టమైన సమాధానమిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి పెళ్లి జరగనున్నట్లు టాక్ వినిపిస్తోంది.